


## మంత్రి కేటీఆర్‌కు కారు బహుకరణ..

మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో మంత్రి కేటీఆర్‌కు కారును బహుకరించారు. కారును బహుకరించిన విధంగా భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించి మీకు కానుకగా ఇస్తామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాయకులు అరటికాయల భాస్కర్, సూరంశంకర్,గొల్లూరి అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, నవంబర్ 2



## సమస్యలు పరిష్కరించాలని వినతి..

ఉప్పల్ నియోజకవర్గ బూత్ కమిటీల సమావేశానికి హాజరైన మంత్రి కేటీఆర్‌ను నాచారం డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ కలిశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో మంత్రికి డివిజన్‌లోని ప్రధాన సమస్యలను వివరించారు. ఏపీ ఫుడ్స్ గుడిసెవాసులకు డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, ఇండస్ట్రీయల్ ఏరియాలో ఉన్న రహేజా విస్తా అపార్ట్‌మెంట్‌వాసులకు ఇండస్ట్రీయల్ నుంచి రెసిడెన్షియల్‌కు కన్వర్షన్ చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు. – ఉప్పల్, నవంబర్ 2



## గులాబీ జెండా ఎగరడం ఖాయం..

బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగుర వేస్తామని మంత్రి కేటీఆర్‌కు పూల మొక్కను అందజేస్తున్న స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, తదితరులు

## గులాబీ శ్రేణుల్లో జోష్..

మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన కేటీఆర్ సభ గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది. కేటీఆర్ ప్రసంగానికి ఉత్తేజితులైన యువ బీఆర్ఎస్ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా కేటీఆర్, కేసీఆర్ జిందాబాద్ అని బిగ్గరగా అరుస్తూ నినాదాలు చేశారు. ఆయన ప్రసంగం సందర్భంగా చప్పట్లు కొడుతూ సంతోషం వ్యక్తం చేశారు. సభ అనంతరం యువకులు కేటీఆర్ చుట్టూ చేరి సెల్ఫీల కోసం ఎగబడ్డారు. కొంతమందికి సెల్ఫీ ముచ్చట తీరడంతో ఎంతో సంబురపడ్డారు. సభకు ముందు తెలంగాణ గేయాలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటా, పాటా అందరిని ఉత్తేజితులను చేశాయి. సభ విజయవంతం కావడంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరుకలెత్తింది.

– కాప్రా, నవంబర్ 2



మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో కేటీఆర్ సభ సందర్భంగా మంత్రి కేటీఆర్‌తో సెల్ఫీ కోసం ఎగబడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



సభకు ముందు నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటా పాటా ...

## బీఎల్ఆర్ ట్రస్టు ఆర్థిక సాయం..

మల్లాపూర్, నవంబర్ 2 : మీర్‌పేట్ డివిజన్ తిరుమలనగర్‌లోని తిరుమల అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న సుబ్రహ్మణ్యం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టు సభ్యుడు జంపాల్‌రెడ్డి మృతుని భార్య నాగినికి రూ.10 వేలు, కాలనీ అసోసియేషన్ తరపున 4 వేలు ఆర్థిక సాయం మల్లేశ్‌గౌడ్, దాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురళి, కృష్ణ, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ సమావేశానికి తరలిన నేతలు

రామంతాపూర్, నవంబర్ 2 : మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో గురువారం జరిగిన ఉప్పల్ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశానికి రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, డాక్టర్ బీవీచారి, ముస్తాక్, తిప్పని సంపత్‌కుమార్ తోపాటు పలువురు వెళ్లారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఉప్పల్, నవంబర్ 2 : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, బోడుప్పల్, చిలుకానగర్, ఉప్పల్ భగాయత్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ సెక్షన్‌లలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేసినట్లు హబ్సిగూడ సూపరిండెంటెంట్ ఇంజినీర్ రాముడు తెలిపారు. ఉప్పల్‌లోని సూపరిండెంటెంట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు ఉంటుందన్నారు. కార్యాలయ ఆవరణలో ఉదయం 10.30 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు.

## ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

### కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, నాయకులు

చర్లపల్లి, నవంబర్ 2 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ వచ్చిన సందర్భంగా చర్లపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా పచారం నిర్వహించి.. సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని, అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని, వచ్చే ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనక రాజుగౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జయకృష్ణ, కడియాల యాదగిరి, లక్ష్మారెడ్డి, కడి యాల బాబు, గిరిబాబు, కొమ్ము సురేశ్, కడియాల బాబు, కొమ్ము రమేశ్, సానెం రాజుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌రాజుగౌడ్, రెడ్డినాయక్, రాఘవరెడ్డి, సత్యనారాయణ, సుభాష్, మురళి, పాండు, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, అలీ, బాల్‌నర్సింహా, నవనీత, సత్తెమ్మ, లలిత, సోమయ్య, ముత్యాలు, రాధకృష్ణలతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

***ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో ..***

ఏఎస్‌రావునగర్ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డిలు వేరువేరుగా పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో మంత్రి కేటీఆర్‌రాక సందర్భంగా డివిజన్ నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, నాయకులు బేతాల బాల్‌రాజు, శేర్ మణెమ్మ, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగేశ్వర్‌రెడ్డి, మురళిపంతులు, కాసం వెంకటహరి, బాల్‌నర్సింహా, రహీం, శోభారాణి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, బసవయ్య, గోవర్ధన్, రాజిరెడ్డి, యాకయ్య, సింగం రాజు, దుర్గ, మల్కా రమాదేవి, సజ్జ రామతులసీతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ సమావేశానికి తరలివెళ్తున్న కార్పొరేటర్ శ్రీదేవి, నేతలు



మంత్రి కేటీఆర్ సమావేశానికి తరలివెళ్తున్న ఏఎస్‌రావునగర్ డివిజన్ నాయకులు

## సంస్కృత అధ్యాపకులు నిర్మల సిద్ధరామ శర్మకు డాక్టరేట్




శంతను నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న సిద్ధరామ శర్మ

రామంతాపూర్, నవంబర్ 2 : రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సంస్కృత అధ్యాపకులు నిర్మల సిద్ధరామశర్మ కు డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత విభాగం శైవాగమం లో (కారణోత్తరాగమము) అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. సిద్ధ రామశర్మకు గైడ్‌గా వ్యవహరించిన డాక్టర్ రమాదేవి నీలకంఠం ప్రోత్సాహం తో కారణోత్తరాగమముపై పరిశోధన చేశారు. ఈ మేరకు ఉస్మాని యా విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో అమెరికాకు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంతను నారాయణ్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు. తమకు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.